

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

గురువారం | 20 | నవంబర్ | 2025 ◆ పేజీలు : 6


# రూ. 40 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

- ఉభయ జిల్లాల్లో 125 మందికి లబ్ధి



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు తన సిఫారసుతో మంజూరైన 125 సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి

మిగతా 2 లో...





### కోటి మంది మహిళలకు రెండు దఫాల్లో

# ఇందిరమ్మ చీరల పంపిణీ

## సీఎం రేవంత్ రెడ్డి

- గ్రామీణ ప్రాంతాలలో నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు 65 లక్షల చీరల పంపిణీ
- మార్చి 1 నుంచి మార్చి 8 వరకు పట్టణ ప్రాంతాలలో 35 లక్షల చీరల పంపిణీ
- 2034 నాటికి కోటీ మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ సంకల్పం
- ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేసిన సీఎం

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** టి మంది మహిళలకు రెండు దఫాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.బుధవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి,పొంగులేటి శ్రీనివాస రెడ్డి ,కోమటిరెడ్డి వెంకటరెడ్డి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు లతో కలిసి వీడియో సమావేశం నిర్వహించగా,ఈ వీసీలో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భారతరత్న దేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు. మహిళలకు సోదరుడిగా పుట్టింటి నుంచి సారె అందిస్తున్నట్లు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. గ్రామం నుంచి జిల్లా మహిళా సమాఖ్య వరకు ఎటువంటి డ్రెస్ కోడ్ లేని కారణంగా వారికి గుర్తింపు లేకుండా పోయిందని, గత ప్రభుత్వ హయాంలో

మిగతా 2 లో...



# నాణ్యమైన పంట సత్వరమే కొనుగోలు చేయాలి

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు


- ధాన్యం, పత్తి పంటల కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక నాణ్యమైన పంట సత్వరమే కొనుగోలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార,చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు బుధవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ధాన్యం, పత్తి పంటల కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో నాణ్యత పరిశీలించి కొనుగోలు చేసిన తర్వాత రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని స్పష్టం చేశారు. గన్ని బ్యాగులు, టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని,ధాన్యం తేమ శాతం రాగానే వెంటనే కొనుగోలు పూర్తి చేసి రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు.కౌలు రైతు వద్ద నుంచి కూడా పత్తి పంట మద్దతు ధరకు

మిగతా 2 లో...

# జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు

- అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరణ
- మద్యం మత్తులో పట్టుబడితే కేసులు నమోదు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు రాత్రివేళలలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి పోలీసులు ఎక్కడికక్కడ మోహరించి డ్రంకన్ అండ్ డ్రైవ్,వాహన తనిఖీలు చేపట్టారు.అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరించారు. మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులను న్యాయస్థానంలో జైలు శిక్ష, జరిమానాలు విధించేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు.జిల్లాలో గుర్తించిన

మిగతా 2 లో...

# రైతులను రెచ్చగొట్టవద్దు....

## మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

- పంట కొనుగోలు, వివిధ అంశాలపై మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి తుమ్మల



**రఘునాథ పాలెం ప్రజా జ్యోతి:** స్వార్ధ రాజకీయాల కోసం రైతులను రెచ్చగొట్టవద్దని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు బుధవారం రఘునాధపాలెం మండల తహసిల్దార్ కార్యాలయంలో

మిగతా 2 లో...

## జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు



(మొదటి పేజీ తరువాయి...)

బ్లాక్ స్పాట్లలో బ్యారికేడింగ్, ప్రమాద సంకేత సూచిక బోర్డులు, స్టాపర్స్, సిగల్ లైట్స్, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలను చేపట్టారు.జాతీయ రహదారులపై నియంత్రణ లేని నిర్లక్ష్యమైన రాష్‌డ్రైవింగ్, హెల్మెట్ ధరించకపోవడం, మద్యం మత్తులో డ్రైవ్, త్రిబుల్ రైడింగ్ చేయడం ద్వారానే ద్విచక్ర వాహనదారులు ఎక్కువ సంఖ్యలో ప్రమాదానికి గురై మరణిస్తున్నారని నివేదికలు చెపుతున్న నేపథ్యంలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు ఖచ్చితంగా డ్రంకెన్ & డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్లు ధరించని వాహనదారులుపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, తద్వారా ప్రమాదల సంఖ్య తగ్గించవచ్చని పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అదేశించారు.ముఖ్యంగా మద్యం మత్తులో రోడ్లపైకి వస్తున్న కొందరు వాహనదారులు, ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని,ఈ క్రమంలోనే ఇలాంటి వ్యక్తులపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అదేశించారు.ఎక్కడైనా వాహనం బ్రేక్డౌన్ అయిన అప్పుడు పక్కన రాళ్లు చెట్టుకొమ్మలు పెడుతున్నారని, రాత్రి సమయాలలో అవి కనపడక ఆగి ఉన్న వాహనాలను ఢీకోట్టడం జరుగుతోందని, దానివల్ల కూడా ప్రమాదాల తీవ్రత పెరుగుతోంది అన్నారు.

## రూ. 40 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

(మొదటి పేజీ తరువాయి...)

బుధవారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు.తద్వారా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల లబ్ధిదారులకు రూ.40లక్షల మేరకు లబ్ది చేకూరింది. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం భరోసాగా నిలుస్తోందని అన్నారు. అత్యవసర వైద్య చికిత్సల కోసం ఇప్పటికే అనేకమందికి ఎల్ ఓ సిలు మంజూరు చేసామని పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికీ.. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ది కలిగేలా కృషి చేస్తానని అభయమిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు మానుకొండ రాధాకిషోర్, మద్ది మల్లారెడ్డి,కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్,పలువురు కార్పొరేటర్లు, ప్రజా సంఘాల బాధ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాణ్యమైన పంట సత్వరమే కొనుగోలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు అనుసరిస్తున్న విధానాన్ని పత్తి పంట కొనుగోలుకు పాటించాలని అన్నారు. తేమ శాతం గ్రామాలలోనే చెక్ చేసుకునేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, డిఎస్ఓ చందన్ కుమార్, డిసిఓ గంగాధర్,సివిల్ సప్లైస్ డి ఎం శ్రీలత, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాటేపల్లి కిరణ్ కు ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి పరామర్శ



**కల్లూరు నవంబర్ 19 ప్రజాజ్యోతి** కాంగ్రెస్ పార్టీ కల్లూరు మండల నాయకులు కాటేపల్లి కిరణ్ అస్వస్థతకు గురై రెండు రోజులుగా ఖమ్మంలోని స్తంభాద్రి హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకుని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం రాత్రి హాస్పిటల్ కు వెళ్లి కిరణ్ ను పరామర్శించారు. ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. వైద్యులతో మాట్లాడి.. మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘురాం రెడ్డి వెంట కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

# కోటి మంది మహిళలకు రెండు దఫాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి...)

మహిళలకు ప్రాధాన్యం కల్పించకపోవడం, వడ్డీ లేని రుణాల పంపిణీలో నిర్లక్ష్యం వహించారని అన్నారు.ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని, మండల కేంద్రాలలో స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి చీరల పంపిణీ చేయాలని అన్నారు.మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి పేరుతో ఈ కార్యక్రమం అమలు చేయాలని అన్నారు.మహిళా సంఘాలకు 27వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందించిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు బస్సులకు యజమానులుగా చేసేందుకు కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టే బాధ్యత కూడా మహిళా సంఘాలకు అప్పగించామని అన్నారు.554 కోట్ల రూపాయలతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మహిళా సంఘాలతో చేపట్టామని అన్నారు. పెట్రోల్ బంక్, సోలార్ పవర్ ప్లాంట్ వంటి అనేక ఆదాయ మార్గాలు మహిళలకు చేర్చాలని ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.శిల్పారామం దగ్గర మహిళా సంఘాల ఉత్పత్తులను విక్రయించేందుకు 150 షాపులను ఇందిరా మహిళా శక్తి బజారు పేరిట ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మహిళా సంఘాల ఉత్పత్తులను ఆన్ లైన్ ద్వారా విక్రయించేందుకు అమెజాన్ సంస్థతో చర్చలు జరుపుతున్నామని, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు గుర్తింపు తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. చీరల పంపిణీ సమయంలో ఎఫ్.ఆర్.ఎస్.ద్వారా ప్రతి మహిళ ఫోటో, ఆధార్ కార్డు వివరాలు సేకరించాలని అన్నారు.గ్రామీణ ప్రాంతంలో 18 సంవత్సరాలు వయస్సు నిండిన 65 లక్షల మంది మహిళలకు మొదటి విడతగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని, వచ్చే సంవత్సరం మార్చి 1 నుంచి మార్చి 8 వరకు పట్టణ ప్రాంతాలలో 35 లక్షల చీరల పంపిణీ జరుగుతుందని అన్నారు.నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు పక్కా కార్యాచరణతో గ్రామీణ ప్రాంతాలలో చీరల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. పారదర్శకంగా చీరల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలని, ఎక్కడ ఎటువంటి వివాదాలకు ఆస్కారం లేకుండా విజయవంతంగా చీరల పంపిణీ పూర్తి చేయాలని అన్నారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులకే కాకుండా రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డు ఉన్న 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీర పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టినట్లు అన్నారు. గత పాలకులు నిర్లక్ష్యం చేసిన వడ్డీలేని రుణాల కార్యక్రమాన్ని ప్రజా ప్రభుత్వం పున:రుద్ధరించిందని అన్నారు.మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగేందుకు పెట్రోల్ బంక్,ఆర్టీసీకి బస్సులు అద్దెకు ఇవ్వడం,సోలార్ పవర్ ప్లాంట్ వంటి వివిధ వ్యాపారాల స్థాపనకు ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేసిందని అన్నారు.గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క ) మాట్లాడుతూ దేశానికి ప్రధాన మంత్రిగా అద్భుతంగా పరిపాలించిన మహా నాయకురాలు ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆమె స్ఫూర్తితో మహిళలంతా ఎదగాలని ఆకాంక్షిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి సంఘాల సభ్యులకు చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టారని అన్నారు.సెర్ప్ అనే సంస్థ ద్వారా పేదరికం నిర్మూలనకు కృషి చేస్తుందని, ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల వద్దకు వెళ్లే అవసరం లేకుండా మహిళా సంఘాలకు నేడు 20 లక్షల రూపాయల వరకు బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో 27 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించామని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, మున్సిపల్ కమీషనర్లు,ఏపీఎం లు, మండల సమాఖ్య అధ్యక్షులు,కార్యదర్శులు,సంబంధిత శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## రైతులను రెచ్చగొట్టవద్దు.... మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



(మొదటి పేజీ తరువాయి...)

పంట కొనుగోలు, వివిధ అంశాలపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ చిరకాల మిత్రులు భాజాపా అధ్యక్షులు రాంచందర్ రావు మేధావి కావచ్చు కాని వ్యవసాయం గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని, ఆయన మాటలు వింటే రైతాంగం నవ్వుకుంటున్నారని, రాజకీయాల కోసం రైతులను అవమానించవద్దని హితవు పలికారు. పత్తి కొనుగోలు అంశం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంటుందని తెలుపుతూ పూర్తి స్థాయిలో కేంద్రం పత్తి కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చినట్లు పచ్చి అబద్ధాలను రామచందర్ రావు ప్రచారం చేస్తున్నారని అన్నారు. 11.75 క్వింటాళ్ల ఉన్న సరాసరి దిగుబడి అర్ధాంతరంగా 7 క్వింటాళ్లకు కేంద్ర ప్రభుత్వం తగ్గించిందని అన్నారు. కిస్సాన్ కప్పాస్ యాప్ విధానం, తుఫాన్ వచ్చినప్పటి నుండి 8 నుంచి 12 శాతం తేమ రావడం లేదని, మినహాయింపు ఇవ్వాలని అనేక సార్లు కోరినప్పటికీ కేంద్రం స్పందించకుండా రైతు వ్యతిరేక విధానాలు అమలు చేస్తుందని అన్నారు. యూరియా సరఫరా, పత్తి కొనుగోలు, ఇతర పంటలకు సంబంధించి కేంద్ర మంత్రుల దగ్గరకు స్వయంగా ముఖ్యమంత్రి వెళ్ళి దరఖాస్తులు అందించిన ఎటువంటి ఫలితం లేదని అన్నారు. జిన్నింగ్ మిల్లుల సంబంధించి ఎల్ 1, ఎల్ 2 విధానం వల్ల రైతులు కష్టపడ్తున్నారని అనేక సార్లు ప్రతిపాదనలు పంపినప్పటికి ధర్నా వరకు పరిస్థితి రావడానికి కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణమని అన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా సోయా, పెసర్లు, కందులు, జొన్నలు, మొక్కజొన్న, వరి వంటి అన్ని పంటలను మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నదని, ప్రతి సంవత్సరం వేయి కోట్ల రూపాయలు భారం పడినప్పటికీ రైతు సంక్షేమం కోసం భరిస్తున్నామని అన్నారు. రైతాంగానికి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం పంట రుణాలు 2 లక్షల రూపాయల లోపు ఉన్న రుణాలను పూర్తి స్థాయిలో మాఫీ చేశామని అన్నారు. బ్యాంకుల దగ్గర నుంచి సమాచారం సేకరించి 25 లక్షల 6 వేల మంది రైతులకు ఒకే విడతలో రుణ మాఫీ చేసిన దమ్మున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని అన్నారు. భాజాపా పరిపాలిస్తున్న రాష్ట్రాలలో ఒక్క రూపాయి రుణమాఫీ చేసిన చరిత్ర లేదని అన్నారు. ఆర్థిక వ్యవస్థ కుదేలైనప్పటికీ ఒకే సంవత్సరంలో లక్షా 6 వేల కోట్లు రైతు సంక్షేమం అభివృద్ధి కోసం ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం బాకీ పెట్టిన యాసంగి రైతుబంధు నిధులు విడుదల చేశామని అన్నారు. భారీ వరదల వల్ల లక్ష 22 వేల ఎకరాలలో పంట నష్టం వాటిల్లితే ఎకరానికి 10 వేల రూపాయలు చొప్పున పరిహారం చెల్లించామని, గత సంవత్సరం వరదలకు పరిహారం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి అనేక ప్రతిపాదనలు పంపినప్పటికీ ఒక్క రూపాయి కూడా రాలేదని, తెలంగాణ రైతాంగం పట్ల తీవ్రమైన వివక్ష కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు కుటుంబానికి 6 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎకరానికి 12 వేల రూపాయల పెట్టుబడి సాయం అందిస్తుందని అన్నారు. రైతులను బజారు లో నిలబెట్టిన భాజపా నాయకులు నేడు నీతులు చెప్పడం విడ్డూరమని అన్నారు. జిన్నింగ్ మిల్లుల ఎల్ 1, ఎల్ 2 నిబంధనలు, తేమ శాతం మినహాయింపు ఇవ్వకపోవడం, కొనుగోలు ప్రారంభించిన నెల తర్వాత ఎకరానికి 7 క్వింటాళ్ల నిబంధన పెట్టడం వంటివి కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక నిర్ణయాలకు నిదర్శనమని మంత్రి విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే సహాయంతో ఇక్కడి రైతాంగం దేశంలోనే అత్యధికంగా వరి పంట దిగుబడి సాధించారని అన్నారు. దేశంలోనే ప్రతి సంవత్సరం దాదాపు 80 లక్షల మేట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తూ బోనస్ అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. ఆయిల్ పామ్ పంటపై దిగుబడి సుంకం ఎత్తివేయడం వల్ల ఇక్కడి రైతులకు నష్టం వాటిల్లిందని అన్నారు. అమెరికా దేశంతో లాలూచీ పడి పత్తిపై దిగుబడి సుంకం 11 శాతం తగ్గించింది వాస్తవం కాదా అని మంత్రి ప్రశ్నించారు. మొక్కజొన్న, సోయాబీన్ వంటి పంటలకు మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయకుండా ఉంటుందని అన్నారు. గత 10 సంవత్సరాల రాష్ట్రంలో పరిపాలించిన నాయకులు ఎప్పుడూ మార్కెట్ కు వెళ్ళలేదని అన్నారు. వ్యవసాయం అధోగతి పాలు కావడానికి కారణం భారాస పార్టీ అని, రుణమాఫీ లక్ష రూపాయలు చేయడంలో విఫలమయ్యారని, 10 సంవత్సరాల పాలనలో ఎప్పుడైనా ఇంత పంట గత ప్రభుత్వం కొనుగోలు చేసిందా అని మంత్రి బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. ప్రభుత్వంపై బురద జల్లేందుకు బిఆర్ఎస్ ప్రయత్నిస్తుందని అన్నారు. గత పాలకుల హాయంలో ధాన్యం కొనుగోలు అంశంలో వేల కోట్ల రూపాయల అవకతవకలు జరిగాయని, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మీద 50 వేల కోట్ల అప్పు భారం పెట్టిందని అన్నారు. భాజాపా నాయకులు ఇప్పటికైనా అనవసరపు విమర్శలు మానుకొని పత్తిపై దిగుబడి సుంకం ప్రవేశ పెట్టాలని, పామ్ ఆయిల్ పై గతంలో ఉన్న 44 శాతం దిగుబడి సుంకం పునఃరుద్ధరించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిన పత్తి పంటను పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని మంత్రి డిమాండ్ చేశారు. రాజకీయాల కోసం రైతులను ఇబ్బంది పెట్టవద్దని, అబద్దాలను ప్రచారం చేయవద్దని అన్నారు. బిఆర్ఎస్ నాయకత్వానికి దమ్ము ఉంటే కుటుంబంలో ఉన్న కలహాలను, అక్కడి నుంచి వస్తున్న విమర్శలకు సమాధానం చెప్పాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలలో కేంద్ర బృందాలు ఇప్పటికీ పర్యటించలేదని, గత సంవత్సరం వచ్చినప్పటికీ ఇప్పటివరకు ఒక్క రూపాయి ఇవ్వలేదని, దీనిపై మాట్లాడే బాధ్యత నాయకులకు ఉండదా అని అన్నారు

# భారత దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్
- ముఖ్య అతిథిగా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘు రామిరెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** భారత దేశంలో తొలి మహిళా ప్రధాని గా ఇందిరా గాంధీ ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి అన్నారు.బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్ర పటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరా గాంధీ సేవలను కొనియాడారు. నాటి నుండి కూడా కాంగ్రెస్ పార్టీ మహిళా సాధికారతకు కట్టుబడి ఉందని అందులో భాగంగానే నేడు మన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని పథకాలకు మహిళా పేరుతోనే పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతే కాకుండా ఇందిరమ్మ జయంతి సందర్భంగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ,నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి,రాష్ట్ర ఓబీసీ సెల్ నాయకులు వద్దేబోయిన నరసింహారావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,పి సి సి సభ్యులు వడ్డే నారాయణరావు,పుచ్చకాయల వీరభద్రం, ఏ ఐ సి సి సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా, జిల్లా కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వరరావు, రాపర్తి శరత్,కన్నం వైష్ణవిప్రసన్న కృష్ణ, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ,నగర కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ బేగ్,గద్దం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, నూకారపు వేంకటేశ్వరరావు, కాళంగి కనకరాజు, జహీర్,జాకీర్ హుస్సేన్, యాసబోయిన శ్రీశైలం,రాంబాబు, కొంటెముక్కల నాగేశ్వరరావు, కిలారి అనిల్,భూక్యా సురేష్ నాయక్, వసీం, మహమూద్,బెజ్జం గంగాధర్,లింగాల రవికుమార్,జాని, ఫరీద్ ఖాద్రి, భవానీ, సుకన్య, లక్ష్మీ, ఉమాదేవి,శ్రీధర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# భూక్య శౌరి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన దేవల నాయక్



**కారేపల్లి, నవంబర్ 19, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని మాణిక్యారం గ్రామ పంచాయతీ రూప్ల తండా కు చెందిన భూక్య శౌరి అనారోగ్యంతో ఇటీవల మరణించారు. బుధవారం ఆయన దశదిన కార్యక్రమం నిర్వహించారు. సింగరేణి మండల మాజీ ఎంపీపీ భానోత్ దేవల నాయక్ ఈ కార్యక్రమానికి హాజరై వారి చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమములో మండల యువ నాయుకులు గుగులోత్ శోభన్ నాయక్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# చలో"హైదరాబాద్

- గీత పనివారల రాష్ట్ర సదస్సు ను జయప్రదం కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక గీత వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీన నిర్వహించే రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ ఖమ్మం జిల్లా గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో బుధవారం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గీత పనివారల జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు తొండల సత్యనారాయణ, దూసరి శ్రీరాములు మాట్లాడుతూ గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయక ప్రభుత్వం మోసం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు చెల్లించాల్సిన రు.13 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని, గీత వృత్తి రక్షణ, వృత్తిదారుల సంక్షేమం, ఆధునికరణ వన పెంపకానికి పది ఎకరాల భూమిని కేటాయించాలని వారు పేర్కొన్నారు.గీత వృత్తిదారులందరికీ సేఫ్టీ కిట్స్ పంపిణీ చేయాలని, రాష్ట్రంలోని గీత సహకార సంఘాలన్నిటికీ సహకారం అందించాలని,రాజ్యాంగ సవరణ ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలని తదితర సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహిస్తున్నట్లు ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మగాని ప్రభాకర్,డి.జి సాయిలు గౌడ్, పల్లె లక్ష్మణ్ గౌడ్, సదానంద గౌడ్, టి. వెంకట్ రాములు, అంబాల నారాయణ గౌడ్ తదితరులు పాల్గొంటారని ఈ సదస్సును గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం జిల్లా నాయకులు చేబ్రోలు ఇంద్రసేన,బంధం నాగేశ్వరరావు,చింతల వాసు మట్టా కాలేష్, మట్టా సైదా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి పర్యావరణం పై అవగాహన కల్పించాలి

- భవిష్యత్ తరాలకు కలుషితం లేని ప్రకృతిని అందిద్దాం
- కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ చైర్మన్ లక్ష్మారెడ్డి



**సత్తుపల్లి నవంబర్19 (ప్రజా జ్యోతి) :** స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, నాబార్డ్ సంయుక్తం గా నిర్వహిస్తున్న యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాంలో భాగంగా మెడిసన్ గార్డెన్,కిచెన్ గార్డెన్, వాటర్ హార్వెస్టింగ్ పిట్, కంపోస్ట్ పిట్,జనరల్ ప్లాంటేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆడిషినల్ డైరెక్టర్ శ్రీనివాస చారి, ఏ యం ఓ ప్రభాకర్ రెడ్డి, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ చైర్మన్ లక్ష్మారెడ్డి, యంగ్ ఎర్త్ లీడర్స్ రాష్ట్ర కో. ఆర్డినేటర్ యానాల వెంకట్ రెడ్డి,సత్తుపల్లి మండల విద్యాధికారి ఎన్. రాజేశ్వర రావు లు పాల్గొని మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పర్యావరణ పై అవగాహన కల్పించి,భవిష్యత్తు తరాలకు కలుషితం లేని ప్రకృతిని అందిద్దామని అన్నారు. మా తరం వారు కలుషితం లేని ప్రకృతిని చూశాం కానీ, ఈ రోజుల్లో భూమి నీరు గాలి చివరికి మనం తినే ఆహారం కూడా కలుషితమై ప్రజల ప్రాణాలు తీసేస్తున్నాయి. నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు పెద్దలు కావున మంచి ప్రకృతిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత మీపై ఉంది .మీ పాఠశాలలో ప్రతి ఒక్కరి పుట్టిన రోజు సందర్భంగా ఒక మొక్క నాటి,మళ్లీ సంవత్సరం తర్వాత మీ పుట్టినరోజుకి మళ్లీ మొక్క యొక్క పుట్టినరోజు చేసి సమాజానికి ఆదర్శంగా నిలవాలని, ప్రతి రక్ష బంధన్ రోజు వృక్షాబంధన్ చేసి, మీ కుటుంబంలో ఒకరిగా గుర్తించాలని అన్నారు. మెడిసన్ గార్డెన్,కిచెన్ గార్డెన్, వాటర్ హార్వెస్టింగ్ పిట్, కంపోస్ట్ పిట్ ,జనరల్ ప్లాంటేషన్ ల ఉపయోగాలు పిల్లలకు వివరించారు.ఈ కార్యక్రమంలో పుడమి సంపాధకులు రమేష్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. నాగేశ్వరరావు, మెంటార్ టీచర్ శ్రీదేవి,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఎర్త్ లీడర్స్ సిజీ ఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమ గుమ్మంలో శతాబ్ది సంబురం

- బూటకపు ఎన్ కౌంటర్లను నిలిపి వేయాలి
- 21న జిల్లాకు శతాబ్ది ఉత్సవ ప్రచార జాతా నగర సమావేశంలో బాగం హేమంతరావు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** ప్రజా ఉద్యమాల గుమ్మం ఖమ్మంలో శతాబ్ది ఉత్సవ ముగింపు సంబురాలు జరుగుతున్నాయని ఇవి కమ్యూనిస్టు పార్టీ పురోభివృద్ధికి, భవిష్యత్తు ప్రజా ఉద్యమాలకు దోహదం కానున్నాయని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. సభలకు సంబంధించి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు.ఖమ్మం నగర సమితి సమావేశం బుధవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో ఎస్ౖ జానిమియా అధ్యక్షతన జరిగింది. సభలో హేమంతరావు మాట్లాడుతూ లక్షలాది మంది ప్రజలను కదిలించేందుకు శ్రేణులు పని చేస్తున్నాయని ఇంటింటికి సభ సందేశాన్ని అందజేస్తున్నామన్నారు. దేశంలో జరుగుతున్న బూటకపు ఎన్ కౌంటర్లను వెంటనే నిలిపి వేయాలని ఆయన డిమాండ్ చేశారు. దశాబ్దాల పాటు ప్రజల కొరకు పని చేసిన వారిని పట్టుకొచ్చి కాల్చి చంపుతున్నారని హేమంతరావు ఆరోపించారు. మావోయిస్టు ఏరివేత పేరుతో కేంద్ర ప్రభుత్వం హింసా పూరిత చర్యలకు పాల్పడి మానవత్వాన్ని మంటగలుపుతుందన్నారు. ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పాల్పడిన వారు దొరికితే విచారించి చట్టం ద్వారా శిక్షించాలని అంతే కానీ అడవుల్లోకి తీసుకెళ్లి ఎన్ కౌంటర్ల పేరుతో హతమార్చే హక్కు ఎవరిచ్చారని హేమంతరావు ప్రశ్నించారు. కార్పొరేట్ల కనుసన్నల్లో మోడీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రకృతి సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే నేపంతో అడవుల నుంచి మావోయిస్టులను తరిమేస్తున్నారన్నారు. మడివి హిడ్మా సహా ఇటీవల జరిగిన ఎన్ కౌంటర్లన్నింటిపైన న్యాయ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. అపరిపక్వతతో కొందరు బిజెపి నాయకులు రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తున్నారని సమాజం పట్ల మావోయిస్టు ఉద్యమం పట్ల అవగాహన లేని మాటలు మాట్లాడుతున్నారని ఎర్రజెండాలను తుల నాడే ప్రయత్నం చేయడం మానుకోకపోతే ప్రజలే తగు రీతిలో బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.ఈనెల 21న సిపిఐ ప్రచార జాతా ఖమ్మంలోకి రానుందని హేమంతరావు తెలిపారు. ఈనెల 15న మహబూబ్ నగర్ జిల్లా గద్వాల్లో ప్రారంభమైన రెండవ జాతా, నవంబర్ 21న ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలోకి ప్రవేశించనుందన్నారు.నేలకొండపల్లి, ముదిగొండ, ఖమ్మం, వివిపాలెం, కొణిజర్ల, వైరా, తల్లాడ, ఏన్కూరు మీదుగా కొత్తగూడెం జిల్లాలోకి ప్రవేశిస్తుందన్నారు. దారి పొడవునా ప్రధాన కేంద్రాల్లో సభలు జరుగుతాయని హేమంతరావు తెలిపారు. ఈ జాతాకు శాసన మండలి సభ్యులు నెల్లికంటి –సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నర్సింహా నేతృత్వం వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ సలాం, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, ఏనుగు గాంధీ,యానాలి సాంబశివరెడ్డి, ఏరియా కార్యదర్శులు నూనె శశిధర్, వరదా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.




# కాల్వొడ్డు మున్నేరు బ్రిడ్జి పై ట్రాఫిక్ ఆంక్షలు ఇన్స్పెక్టర్ బెల్లం సత్యనారాయణ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం కాల్వఒడ్డు మున్నేరుపై తీగల వంతెన నిర్మాణం కోసం భారీ యంత్రాలను ఉపయోగిస్తున్న నేపథ్యంలో పాత బ్రిడ్జి పై ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు ఇన్స్పెక్టర్ బెల్లం సత్యనారాయణ తెలిపారు.నేటినుండి ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మున్నేరు పాత వంతెన పై వాహనాల రాకపోకలు నిలిపి వేస్తున్నట్లు తెలిపారు.ప్రజలు గమనించి ఆయా సమయంలో ప్రత్యామ్నాయ మార్గాలలో ప్రయాణం కొనసాగించి సహకరించగలరని తెలిపారు.

## మిస్ట్ కళాశాల విద్యార్థి ఇంటర్న్ షిప్ కి ఎంపిక



**సత్తుపల్లి నవంబర్19(ప్రజా జ్యోతి ):** స్థానిక మదర్ తెరిసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్సి విభాగం నుండి బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న పిదమర్తి.సాయి వైభవ్ కుమార్,బ్రాడ్ రీడ్జ్ ఫైనాన్షియల్ సొల్యూషన్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ లో నెలకు రూ 25వేల రూపాయలతో వేతనంతో ఇంటర్న్ షిప్ కి ఎంపిక అవ్వడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని హరి కృష్ణ తెలియజేసినారు. ఈ ఇంటర్న్ షిప్ కి ఎంపికైన విద్యార్థి మాట్లాడుతూ మదర్ తెరిసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో క్రమశిక్షణతో కూడిన తరగత గది బోధనతో పాటు సమాంతరంగా కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, అర్థమెటిక్, రీజనింగ్ మరియు కోడింగ్ పై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం ద్వారా నాకు ఈ విజయం సాధ్యమైందని అన్నారు. ఈ ఇంటర్ షిప్ కి ఎంపికైన విద్యార్థిని కళాశాల ప్రిన్సిపల్ , సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీ చలసాని సాంబశివరావు ,ఐ క్యు ఏసి ఆర్డినేటర్ డాక్టర్ ఎం వి రామచంద్ర రావు , సిఎస్సి విభాగం అధిపతి పి మారేశ్వర్ రావు ,ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ టీ. రాఘవ రాజు , వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## నాట్య విపంచి పురస్కారం సాధించిన త్రివేణి విద్యార్థులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** శ్రీ డాన్స్ అకాడమీ వెల్ఫేర్ అసోసియేషన్ బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన బాల్య నాట్యోత్సవం 25 లో ఖమ్మం త్రివేణి పాఠశాల 9వ తరగతికి చెందిన హేమశ్రీ లేఖ మరియు 7వ తరగతికి చెందిన హరిణి కీర్తి,నాట్య విపంచి పురస్కారం సాధించారు.కార్యక్రమం అనంతరం జరిగిన కార్యక్రమంలో హేమశ్రీ లేఖని మరియు హరిణి కీర్తిని,ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి విద్యార్థులను అభినందించారు.ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ చూపటానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని, ఆ మార్గంలోనే విద్య ప్రణాళిక రచించబడిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలు హడావుడి మొదలైంది

**వేంసూరు నవంబర్ 19 ప్రజాజ్యోతి:** మండలంలో పంచాయతీ ఎన్నికలు హడావుడి మొదలైంది ఇప్పటివరకు లేని హడావుడి పొంగులేటి లేటి ప్రెస్ మీటింగ్ లో పంచాయతీ ఎన్నికలు ముందుగా జరుతాయి అని చెప్పటంతో మండలంలో అన్ని పంచాయతీలో పండగ వాతావరణంలా ఉంది అభ్యర్థులు ఓట్లు కోసం పోటీ పడుతున్నారు, య, సి మరియు యస్, టీ రిజర్వేషన్లో ఎటువంటి ఇబ్బంది లేదు కానీ ఓసీ సీట్లను కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు కేటాయించి పోటీ చేయాలనీ చెప్పటంతో ఎవరు సీటు ఖాళీ అవుతుందో అని భయంతో కొన్ని పంచాయతీ అభ్యర్థులలో టెన్షన్ వాతావరణం ఉంది, మరి కొంతమంది ఇప్పటికైనా ఎన్నికలు జరుతున్నాయని సంతోషంతో ఉన్నారు, ఏది ఏమైనా పంచాయతీ ఎన్నికలు ఒకటి రెండు నెలలలో జరుగుతాయి మరికొద్ది రోజుల్లో కొత్త సర్పంచ్ లు రానున్నారు.

# ఎంపీ ఎమ్మెల్యేలను కలసిన కాంగ్రెస్ నాయకులు





**కారేపల్లి, నవంబర్ 19, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘు రామ్ రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయకులను వారి వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు ప్రజా సమస్యలపై, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ చేతులమీదుగా ఖమ్మం క్యాంప్ ఆఫీసు లో సింగరేణి మండలంలోని లబ్ది దారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించారు. ఈ సందర్భంగా కారేపల్లి కాంగ్రెస్ నాయకులు, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజా శేఖర్ సమక్షం లో ఎంపీ రఘు రామ్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. అనంతరం కారేపల్లి శివాలయం వద్ద సైడ్ డ్రైనేజీ కొరకు గ్రామ పెద్దలు భీమవరపు శ్రీనివాసరావు ఎంపీ కి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ని కలిసి కారేపల్లి లో సుమారు రెండు కోట్ల తో సి సి రోడ్లు వేయిస్తున్నందుకు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బానోతురామ్మూర్తి,మల్లెల నాగేశ్వరావు,గూగులోతు శ్రీను,గూగులోతు భీముడు,సొసైటీ డైరెక్టర్ హీరాలల్, తోగర శ్రీను, మలేష్. మేదరి రాజా తదితరులు పాల్గొన్నారు.

## తూకాల్లో మోసం చేస్తున్న వ్యక్తులపై కేసులు నమోదు చేసిన ఎస్ఐ వెంకటకృష్ణ






**తల్లాడ, నవంబర్ 19 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలంలో పలు గ్రామాలలో పత్తి కొనుగోలు చేస్తూ ఎలక్ట్రానిక్ కాటాల్లో రిమోట్ తో పత్తి తూకాన్ని తక్కువగా చూపిస్తూ మోసం చేస్తున్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసారు. తల్లాడ మండలానికి చెందిన పత్తి వ్యాపారులు ఏలాంటి అనుమతులు లేకుండా పత్తి వ్యాపారం చేస్తున్న పలువురు వ్యక్తులు ఎలక్ట్రానిక్ కాటాలలో రిమోట్ తో క్వింటాకు 15 కేజీల నుంచి 20 కేజీలు తక్కువ చూపిస్తూ మోసం చేస్తుండగా తల్లాడ పోలీసులు దాడులు నిర్వహించి ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. వారితో 6 టాటా ఏసీ వాహనాల తో పాటు ఆరు ఎలక్ట్రానిక్ కాటాలను ఎస్సై వెంకట కృష్ణ స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా పత్తి కొనుగోలు చేస్తున్న 60 మంది వ్యాపారులపై ఎస్ఐ వెంకటకృష్ణ బైండోవర్ కేసు లు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటకృష్ణ మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి సాగుచేసిన పంటలను అమ్ముకునే ప్రయత్నంలో దళారులు అక్రమ పద్ధతిలో కాటాలలో మోసం చేస్తూ తీవ్రంగా నష్టపరుస్తున్నారని తెలిపా రు. అలాంటి వ్యాపారులపై రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. లైసెన్స్ లే కుండా అక్రమంగా వ్యాపారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## చేగొమ్మ సొసైటీ చైర్మన్ గా బడేటి శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరణ

**పాలేరు ఆర్. సి. నవంబర్19 ప్రజా జ్యోతి:** పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలంలోని చేగొమ్మ సొసైటీ(పి. ఏ .సి .ఎస్) చైర్మెన్ గా బడేటి శ్రీనివాస్ రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు .ఈ సందర్భంగా పలువురు చైర్మన్ శ్రీనివాసరావుకు కు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రముఖులు, రైతులు, అభినందనలు తెలియజేశారు.



## విలేకరుల సమావేశంలో మంత్రి తుమ్మల కామెంట్స్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** తెలంగాణ బిజేపి అధ్యక్షుడు రామచంద్ర రావు మేథావి కావొచ్చు కానీ రైతాంగాన్ని అవమాన పరచొద్దు.కర్రు కాల్చి వాత పెట్టినా బీ.ఆర్.ఎస్ బుద్ధి మారలేదు.పదేళ్ల పాలనలో ఏనాడు బీ.ఆర్.ఎస్ రైతు కష్టాలు పట్టించు కోలేదు.దేశ ప్రధాని మోదీ పత్తి కొనుగోళ్లు జరపాలని ప్రకటనలు చేస్తారు.మరోపక్క సీసీఐ నిబంధనలు పెట్టీ రైతులని ఇబ్బందులు పెడుతున్నారు.బీ.ఆర్.ఎస్ పెద్దలు తమ ఇంట్లో కుంపటి రాష్ట్రం అంతా పెట్టొద్దు.రైతులను రెచ్చగొట్టి ప్రభుత్వాన్ని బదనం చేయాలని బీ.ఆర్.ఎస్ కుట్రలు మీ ఇంటి ఆడబిడ్డ అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పండి.కొనుగోళ్లు మొదలయ్యాక కపాస్ కిసాన్ యాప్ పెట్టారు.మొంథా తుఫాన్ ప్రభావంతో పత్తి తేమ శాతం విషయంలో సడలింపుకు విజ్ఞప్తి చేశాం జిన్నింగ్ మిల్లులు సమ్మె చేయడానికి కేంద్ర ప్రభుత్వం వైఖరి కారణం దేశంలో ఎక్కడా లేని విధంగా ఎం ఎస్. పీ కి పంటలు కొనే రాష్ట్రం తెలంగాణ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని ఎన్నికల ప్రచారంలో వాగ్దానం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశంలో ఎక్కడ లేని విధంగా రుణమాఫీ చేసిన దమ్మున్న ప్రభుత్వం, లక్షా ఆరు వేల కోట్లు ఒక్క సంవత్సరం లోనే రైతులు కోసం ఖర్చు పెట్టాం దేశం మొత్తం 70 వేల కోట్లు రుణమాఫీ మన్మోహన్ సింగ్ పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది.యూరియా సరఫరాలో సాకులు చెప్పి రైతులని బజారులో నిలబెట్టిన బిజేపి శ్రీరంగ నీతులు ఎందుకు తేమ ఇరవై శాతం వరకు ఉన్నా పత్తి కొనుగోలు చేయాలని సీసీఐ సిఎండి కి ప్రభుత్వం పక్షాన గట్టిగా చెప్పాం ఎకరాకు 7 క్వింటాలు పత్తి నిబంధన ఎత్తి వేయాలని సీసీఐ సిఎండి కి స్పష్టం చేశాం దేశ ప్రధాని ఎంత పత్తి ఉన్నా కొనాలంటారు.సీసీఐ మాత్రం ఎకరాకు 7 క్వింటాలు మాత్రమే కొంటామని నిబంధన పెట్టారు.ప్రతి ఏడాది లక్షా యాభై వేల మెట్రిక్ టన్నుల ధాన్యం తెలంగాణ లో పండిస్తారు.ధాన్యం కొనుగోలు లో తెలంగాణ పట్ల కేంద్రం సవతి తల్లి ప్రేమ పామాయిల్ ఇంపోర్ట్ టాక్స్ తగ్గించారు.పత్తి దిగుమతి సుంకం ఎత్తి వేశారు.యూరియా సరఫరా లో పత్తి కొనుగోళ్లలో కేంద్రం తప్పిదానికి రేవంత్ ప్రభుత్వం పై బీ.ఆర్.ఎస్ విమర్శలు ప్రజలు గమనిస్తున్నారు.సీసీఐ నిబంధనలు మార్చి పత్తి రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం బీ.ఆర్.ఎస్ మరియు బీజేపీ పార్టీలు రైతులు ముసుగులో చేస్తున్న రాజకీయం దిగజారుడుగా ఉంది.యావత్ దేశంలో ఎక్కడా లేని విధంగా రుణమాఫీ రైతు భరోసా పథకంతో తెలంగాణ లో రైతు రాజ్యం అన్నారు.

# చిల్డ్రన్ హోమ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

- మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన మంత్రి తుమ్మల
- ఆకాశమే హద్దుగా ఎది గేందుకు మహిళలకు ప్రభుత్వ తోడ్పాటు... మంత్రి తుమ్మల నాగేశ్వర రావు





**రఘునాధపాలెం ప్రజా జ్యోతి:** ఆకాశమే హద్దుగా ఎదిగేందుకు మహిళలకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలి పారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు బుధవారం రఘునాధపాలెం మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయం వద్ద కోటి 35 లక్షల రూపాయలతో చేపట్టనున్న బాల సదనం భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గరీబీ హఠావో నినాదంతో పేదల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహా నాయకురాలు ఇందిరా గాంధీ 108వ జయంతి సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. సామాన్యులు, శ్రమ జీవులకు మేలు చేస్తూ ఇందిరా గాంధీ పరిపాలన పద్ధతుల్లో అనేక సంస్కరణలు అమలు చేశారని, ఇందిరమ్మ పాలన అంటే పేద ప్రజల పాలన అనే కీర్తి సంపాదించుకున్నారని మంత్రి తెలిపారు. ఆర్థిక పరమైన సమస్యలు ఉన్నప్పటికి మహిళా సంక్షేమానికి కట్టుబడి అనేక కార్యక్రమాలను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలోని మహిళలకు పుట్టింటి నుంచి అందించే సారే లాగా భావిస్తూ భుత్వం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని, కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. మహిళా సంఘాల్లోని వారికి ప్రత్యేకంగా గుర్తింపులభించే విధంగా మహిళలకు ఇష్టమైన డిజైన్ తో కూడిన చీరను పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళలు ఆకాశమే హద్దుగా ఎదగాలని లక్ష్యంతో నీలం రంగు చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించామని అన్నారు. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకు, సోలార్ విద్యుత్ ప్లాంట్ వంటి అనేక రంగాలలో మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని అన్నారు. సిరిసిల్లలోని చేనేత కార్మికులు తయారు చేసిన ఇందిరమ్మ చీరలను నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు మొదటి విడత గ్రామీణ ప్రాంతాల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. కులగణన సర్వే ప్రకారం వచ్చిన సమాచారంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర పంపిణీ చేయాలని మంత్రి అన్నారు. మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగేందుకు పాఠశాల ఏక రూప దుస్తులు కుట్టే బాధ్యతలు అప్పగించడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నేడు ముఖ్యమంత్రి ప్రారంభించారని అన్నారు. ఖమ్మం జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే లక్షా 27 వేల మంది విద్యార్థులకు ఏక రూప దుస్తులు మహిళా సంఘాల ద్వారా కుట్టించి, కోటి 27 లక్షల రూపాయల ఆదాయం పొందారని అన్నారు. ఖమ్మం జిల్లాలో 5.8 మెగా వాట్ల సామర్థ్యంతో 2 సోలార్ విద్యుత్ ప్లాంట్ లను మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా మహిళా సంఘాలచే 35 కోట్లు ఖర్చు పెట్టి ప్రభుత్వ పాఠశాలలను బాగు చేసుకున్నామని అన్నారు. ప్రతి ఒక మహిళకు తప్పని సరిగా చీర అందుతుందని ఎటువంటి కంగారు పడాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎటువంటి ఫిర్యాదులు రాకుండా విజయవంతంగా చీరల పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల సభ్యులు మాట్లాడుతూ వడ్డి లేని రుణాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, షీ రాక్స్ సెంటర్, స్త్రీ టీ స్టాల్స్, మహిళా మార్ట్ ఏర్పాటు వంటి అనేక మహిళా సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. పుట్టింటి చీర అందినట్లుగా ప్రభుత్వం నుంచి అందే ఇందిరమ్మ చీరను పరిగణించాలని అన్నారు. అనంతరం మంత్రి మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. 54 కోట్ల 13 లక్షల బ్యాంక్ లింకేజ్ రుణాల చెక్కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం నగర కార్పొరేటర్లు, డీఆర్డీఓ సన్యాసయ్య, డి.డబ్ల్యు.ఓ. రాంగోపాల్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, పంచాయతీ రాజ్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ ఇ ఇ లు పుష్పలత, మండల తహసీల్దార్ శ్వేత, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ గురుకులల్లో వినూత్న మార్పులు

- గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటా లోకేష్, జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాసరావు.

**మధిర ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ సర్కారు వచ్చిన తర్వాత గురుకులాల్లో విన్నుత్నమైన మార్పులు చోటు చేసుకున్నాయని విద్యార్థులకు కాస్మోటిక్స్ మిస్ చార్జీలు పెంచారని గురుకులాలపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తుందని గురుకుల పేరెంట్స్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటా లోకేష్, జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారంమధిర ప్రెస్ క్లబ్ కార్యాలయం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో SC, ST, BC పేరెంట్స్ కమిటీ అసోసిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట లోకేష్ జిల్లా అధ్యక్షులు గొల్లమందుల శ్రీనివాసరావు. మాట్లాడుతూ గురుకులల్లో చదివే విద్యార్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున మెస్ చార్జీలు కాస్మటిక్ చాట్ పెంచడం జరిగిందని పేర్కొన్నారు.రోజుకు 25 మంది విద్యార్థులను మెస్ దగ్గర ఒకరిని పనిలో ఉంచడం వలన వారి చదువుపై తీవ్రమైన ప్రభావం పడుతోందని, వెంటనే ఈ విధానాన్ని రద్దు చేసి విద్యార్థుల స్థానంలో ఇతర సిబ్బందిని నియమించాలని ఆయన కోరారు. పిల్లలు మానసిక ఒత్తిడికి గురికాకుండా వారిని పర్యాటక ప్రాంతాలకు తీసుకువెళ్లి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు.పి ఎం సి నిధులను నిజంగా వినియోగిస్తున్నారా..? లేదో? అధికారులు పరీక్షించాలన్నారు. జిల్లా వారీగా ఒక ఆర్ సి ఓ ని నియమిస్తే పర్యవేక్షణ మరింత బలపడుతుందని సూచించారు. ప్రతి స్కూల్‌ను రోజూ ఒక అధికారి సందర్శించే విధానం అమలులోకి వస్తే తెలంగాణ గురుకులాలు దేశంలోనే ఉత్తమ స్థాయికి చేరతాయని ఆయన అభిప్రాయపడ్డారు.అలాగే SC, ST, BC గురుకుల స్టేట్ పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట లోకేష్ మాట్లాడుతూ తెలంగాణలో గురుకులాల పరిస్థితి తీవ్ర దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. యూనిఫాంలు, ఆహార సరఫరా వంటి మౌలిక అవసరాలు సక్రమంగా అందక, అనేక చోట్ల ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. అధికారుల పర్యవేక్షణను కఠినంగా కొనసాగించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. గతంలో గురుకులాల స్థితి చాలా మెరుగ్గా ఉండేదని, అలుగునూరు వంటి పాఠశాలల్లో NEET విద్యార్థులకు ప్రత్యేక పర్యవేక్షణ ఉండేదని ఆయన గుర్తు చేశారు. పిల్లల నైపుణ్యాన్ని గుర్తించి వారికి అవసరమైన వసతులు కల్పించాలని కోరారు.పేరెంట్స్ అసోసియేషన్ పిల్లల సంక్షేమం కోసం పనిచేస్తుందని, ప్రతి నియోజకవర్గంలో అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. గురుకుల పాఠశాలలను అధికారికంగా ఒక ప్రభుత్వ శాఖగా ప్రకటించాల్సిన అవసరం ఉందని కోట లోకేష్, గొల్లమందల శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో గురుకుల పేరెంట్స్ కమిటీ మధిర మండల అధ్యక్షులు కనకపుడి రాము, దర్శి కిరణ్ పాల్గొన్నారు.




## విద్యార్థులు పుస్తక పఠన నైపుణ్యం పెంపొందించుకోవాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని
- గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మెహేంది , ముగ్గుల పోటీలు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక విద్యార్థులు పుస్తక పఠన నైపుణ్యం పెంపొందించుకోవాలని గ్రంథాలయాలలో విస్తృతమైన పరిజ్ఞానం కలిగే పుస్తకాలు అందుబాటులో ఉంటాయని గ్రంథాలయ సేవలు వినియోగించుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని సూచించారు.గ్రంథాలయ వారోత్సవాల ఆరవ రోజు విశిష్ట అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన సర్వసాలని పుస్తకాలు వార్త పత్రికలు చదివి జ్ఞానం పెంచుకోవాలని అన్నారు .అనంతరం పాఠశాల విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ముగ్గుల పోటీలు ,మెహేంది పోటీలు నిర్వహించారు .ఖమ్మం నగరం కి చెందిన పలు ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.ఈ గ్రంథాలయ వారోత్సవాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కరుణ కుమారి ,గ్రంథాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కేవిఎస్ఎల్ ఎన్ రాజు , సెక్రటరీ ఇమామ్ , గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు జె భాస్కర్ , సిహెచ్ శ్రీనివాస్ , ఎస్ లలిత ,కుమారి ,అఖిల్ ,సుమలత విజయ కుమారి ,నాగలక్ష్మి ,రవిబాబు , భూక్యా బాబు , రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## బనిగండ్లపాడు లో ఘనంగా దుర్గామల్లేశ్వర స్వామి వారికి అన్నాభిషేకం



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం ఆలయ అర్చకులు కశావఝుల నరసింహ మూర్తి ఆధ్వర్యంలో దుర్గా మల్లేశ్వర స్వామి వారికి వేదమంత్రాల మధ్య అన్నాభిషేకం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుండి స్వామివారి నిత్య అర్చనలు,పంచామృతాలతో, సర్వాంగాభిషేకము,ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులు, దంపతుల చే వేద పండితులు గణపతి పూజ నిర్వహించి,స్వామివారికి ప్రత్యేకంగా వండిన అన్నము(వంటకాలు)తో అన్నాభిషేకం నిర్వహించారు.అనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు సుమారు 2000 మందికి దాతల వితరణతో అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.ఆలయ కమిటీ సభ్యులు వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి , కుటుంబ స భ్యులు సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ యన్నం పిచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్దమళ్ళ మోహన్ రావు,మాజీ సొసైటీ చైర్మన్ యన్నం సత్యనారాయణరెడ్డి,వేద పండితులు కశావఝుల చంద్రశేఖర్,నరసింహ మూర్తి,గ్రామ పెద్దలు బొగ్గుల వీరారెడ్డి,బాణాల శ్రీనివాసరావు,ఎదురు కృష్ణారెడ్డి,బండి వెంకటేశ్వరరావు,శాగం లక్ష్మి కుమార్ రెడ్డి, తల్లపురెడ్డి నంది రెడ్డి,గూడూరు శ్రీనివాస్ రెడ్డి, తాళ్లూరి నాగరాజు, గూడూరు సత్య నారాయణ రెడ్డి,లక్ష్మణ్, దాసరి మోక్షం,మిద్దె వెంకటేశ్వర్లు,పెద్దమళ్ళ రాంబాబు,చేజర్ల మల్లికార్జున్, షేక్ బాషా,గుర్రాల నాగభూషణ్ రెడ్డి, యరమల ద్వారకానాథ్ రెడ్డి,కర్నాటి అనుదీప్ రెడ్డి, కాటూరి మణికంఠ,గ్రామ ప్రజలు,వివిధ గ్రామాల భక్తులు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం



**పాలేరు ఆర్.సి నవంబర్19 ప్రజా జ్యోతి :** కూసుమంచి మండలం గ్రామంలో బుధవారం అయ్యప్ప సాములు మాల ధారణ చేశారు. మాల ధారణ తొలి రోజు పురస్కరించుకుని కూసుమంచి గ్రామంలో కార్తిక మాసం సందర్భంగా వెంకట్ నారాయణ (అయ్యప్ప) గురుస్వామి, మంద నాగులు విజయమ్మ వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలోస్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప మాలధారణ అనేది భక్తి, నియమాలు, శుద్ధతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. భక్తులు భవాని స్వామి నియమాలు పాటించి విజయవంతంగా దైవ దర్శనానికి వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంద నాగులు విజయమ్మ ,మంద మధు, స్వర్ణ, మంద జానకి రామ్ కన్య సామి, ప్రసన్న, మంద మోహన్ రావు, నళిని , చిన్న నవీన్, నరాటి వెంకన్న , రమేష్ , వెంకటేష్, బెల్లంకొండ రనిల్ మమత, సరూప, ఉపేందర్ , నరేష్ కిష్టాపురం గ్రామస్తులు అయ్యప్ప స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రియంబర్స్ మెంట్ చెల్లించాలంటూ ఖమ్మం విద్యార్థులు పాదయాత్ర




**పాలేరు ఆర్.సి నవంబర్ 19 ప్రజా జ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన రూ.8,300కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలనే డిమాండ్‌తో ఖమ్మం నగర యువకులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి రాకేష్ దత్తా, ఖమ్మం జిల్లా బీసీ యూత్ ప్రెసిడెంట్ గోనే శ్రీ శ్రీ, విద్యార్థి సంఘం ప్రెసిడెంట్ ముదిగొండ పవన్ లు ఈనెల 17 నుండి పోరుబాట పట్టారు. పాదయాత్రలో భాగంగా సోమవారం ప్రారంభమైన పాదయాత్ర బుధవారం సాయంత్రం కూసుమంచి మండల కేంద్రానికి చేరుకున్నారు. వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు తమ కళాశాలల్లో తరగతులను నిలిపివేస్తుండడం, విద్యార్థులు తమ విలువైన విద్యను కోల్పోతుండడం వంటి సమస్యలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల గురించి వివరించడం జరుగుతుందని వారు తెలిపారు.యువత తలుచుకుంటే ప్రభుత్వాలు దిగిరాక తప్పదని వారు స్పష్టం చేశారు. రీయింబర్స్‌మెంట్‌లో జాప్యం వల్ల వేలాది మంది విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టబడ్డారని, వారి భవిష్యత్తును ప్రమాదంలో పడేయవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు కోరుతున్నారు.ప్రభుత్వం వెంటనే బకాయిలను విడుదల చేయాలని, లేని పక్షంలో కళాశాలలు ఎటువంటి అడ్డంకులు లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేయాలని ఆదేశిస్తూ అత్యవసర ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రభుత్వం తన బాధ్యతను గుర్తు చేయడం, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలోకి జారుకోకుండా కాపాడటం ఈ పాదయాత్ర లక్ష్యమని వారుతెలిపారు.

## జనసేన పార్టీ మధిర నియోజకవర్గంలో లోకల్ ఎలక్షన్ బాడీలో పోటీ

- **జనసేన పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు తాళ్లూరి డేవిడ్**



**మధిర ప్రజా జ్యోతి:** జనసేన పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు తాళ్లూరి డేవిడ్ బుధవారం మీడియాతో మాట్లాడుతూ రాబోయే లోకల్ ఎలక్షన్ బాడీలో మధిర నియోజకవర్గంలో 125 గ్రామాల్లో జనసేన పార్టీ పోటీ చేసిద్దని పోటీ చేయటానికి నియోజకవర్గం కార్యకర్తల సిద్ధంగా ఉన్నారని జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆశయాలను ప్రజల్లో తీసుకెళ్తామని వివిధ పార్టీల గెలుపోటములు డిసైడ్ చేసేది యువతనని నియోజకవర్గంలో జనసేన పార్టీకి యువత బలమని నియోజకవర్గంలో మండలాల్లో గ్రామాలలో జనసేన పార్టీ పోటీలో ఉండిద్దని పార్టీని గెలిపించే దమ్ము యువతకు ఉందని మధిర నియోజకవర్గం గడ్డమీద జనసేన జెండా ఎగరవేయుటకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలియజేశారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జన్మదిన వేడుకలు

- **మొట్టమొదటి ఏకైక మహిళ ప్రధాని ఇందిరా గాంధీ**
- **గరీబీ హటావో నినాదంతో పేద ప్రజల జీవితాలు వెలుగులు నింపిన ఘనత ఇందిరా గాంధీ**
- **ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన భీం రెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



**పాలేరు ఆర్.సి నవంబర్ 19 ప్రజా జ్యోతి:** భారతదేశంలో తొలి మహిళా ప్రధానిగా ఇందిరాగాంధీ ఎన్నో సంస్కరులు తీసుకువచ్చారని ప్రజలు హృదయాల్లో కొలువు తీరిన నాయకురాలు దివంగత ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ అని కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇన్చార్జి భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.క్యాంపు కార్యాలయంలో ఇందిరా గాంధీ జయంతి బుధవారం క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ ఖ్యాతిని పెంచి ఉక్కు మనిషిగా పేరు పొందిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతోందని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ హయాంలో అన్ని వర్గాల వారి అభ్యున్నతి కోసం కృషి చేశారని కులాల మధ్య పోరాటం నడుస్తుందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను ఓటు బ్యాం కులా వాడుకుంటున్నారని ఆరోపించారు. ప్రజా సంక్షేమం కోసం పోరాడి దేశం కోసం ప్రాణ . త్యాగం చేసిన వారిలో ఇందిరమ్మ కుటుంబం ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి, జూకూరి గోపాల్ రావు, బెల్లంకొండ వెంకన్న, ఎడవెల్లి రామిరెడ్డి,హాఫీజుద్దీన్, భారీ వీరభద్రం, జర్పుల శ్రీనివాస్, అర్వ పల్లి జనార్దన్ గౌడ్, బిక్షం నాయక్, గుండా భూపాల్ రెడ్డి,ఆంతోటి వెంకన్న,కనతాల నాగయ్య,చాట్ల పరశురామ్, బెల్లంకొండ కిరణ్, బెల్లంకొండ శరత్,తంగెళ్ళ చంద్రయ్య,గుగులోతు బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్దలు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్బంగా ఘన నివాళులు



**మధిర ప్రజా జ్యోతి :** మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గారి జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ ఇందిరా గాంధీ గారు భారత రాజకీయాలలో అపూర్వమైన నాయకత్వం కనబరిచారు. దేశ అభివృద్ధి, జాతీయ ఏకత కోసం ఆమె చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయి. ఆమె చూపిన మార్గంలోనే కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం, అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతుంది. గ్రామీణ ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ధ్యేయం అని పేర్కొన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయిలూరి సత్యనారాయణరెడ్డి మండల కిసాన్ సేల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య సేవాదళ్ అధ్యక్షుడు అదురి శీను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, పతేపరపు సంగయ్య ఆత్మ కమిటీ డైరెక్టర్ మైలవరపు లక్ష్మి స్వాతి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు సాలిక సురేష్కాంగ్రెస్ పార్టీ నాయకులు పగిడిపల్లి డేవిడ్, ఊట్ల రాంబాబు, కోటా డేవిడ్, మైలవరపు చక్రి, షేక్ గౌసుద్దీన్, ఎండి రహీం మొదలగువారు పాల్గొని నివాళులు అర్పించారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయులు నెల్లూరి పెద్ద పుల్లయ్య ఆకస్మిక మృతి

- **సంతాపం తెలియజేసిన టీఎస్ పిఆర్టియు నాయకులు**





**మధిర ప్రజా జ్యోతి** మండలం పరిధిలో మర్లపాడు గ్రామ నివాసి రిటైర్డ్ ఉపాధ్యాయులు నెల్లూరి పెద్ద పుల్లయ్య( 81 ) అనారోగ్య కారణం తో బుధవారం ఆకస్మికంగా మరణించారు జిల్లా పి ఆర్ టి యు నాయకులు ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించి పెద్ద పుల్లయ్య సర్వీస్ లో ఉన్నంతకాలం పి ఆర్ టి యు లో క్రియాశీలక సభ్యులుగా ఉండేవారని పుల్లయ్య ఆత్మకు శాంతి చేకూరాలని జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ రంగారావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మ రెడ్డి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. రాష్ట్ర బాధ్యులు షేక్ మదార్ జిల్లా ఉ పాధ్యక్షులు సిహెచ్ వి.రవికుమార్ నాయకులుపురం సంగారావు తెల్లమేకల శ్రీనివాసరావు, డి.లింగయ్య, వివిఎన్ రాజు, జీ.కేశవులు నివాళులర్పించి సంతాపం తెలియజేశారు

## రైతు శ్రేయస్సు కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

- **వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ దేవి**



**కల్లూరు నవంబర్ 19 ప్రజా జ్యోతి:** కల్లూరు మున్సిపాలిటీలో గ్రామాల రైతులకు గన్ని బ్యాగుల కొరత లేకుండా ముందస్తు ప్రణాళికతో సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు కల్లూరు మండల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో బుధవారం కల్లూరు సొసైటీ మరియు మున్సిపాలిటీ గ్రామాలకు 50 వేల గన్ని బ్యాగులు అందుబాటులో వచ్చాయి అని తెలిపారు. కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలకు సొసైటీ ద్వారా ఖరీఫ్ కాలంలో దాన్యం కొనుగోలు కేంద్రాలకు ముందస్తు ప్రణాళికతో రైతుల కు గన్ని బ్యాగుల సమస్య తలెత్తకుండా ముందస్తుగా అందుబాటులోకి 50 వేల గన్ని బ్యాగులు వచ్చాయని రైతు శ్రేయస్సు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క లక్ష్యమని రైతు ఆరుగాలం పకృతి విపత్తులను ఎదుర్కొని పండించిన పంటను డీసీఎంఎస్, ఐకెపి, మెప్మా, కేంద్రాల ద్వారా రైతులు ధాన్యాన్ని అమ్ముకొని ప్రభుత్వం మద్దతు ధర పొందాలని, దళారుల చేతుల్లో మోసపోవద్దని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సొసైటీ చైర్మన్ బీరవల్లి శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు జిల్లెల్ల కృష్ణారెడ్డి, భాగం ప్రభాకర్ చౌదరి, బీరవల్లి మాధవ్, లాలయ్య, బస్వి రెడ్డి, రత్నాల రెడ్డి, మాధవరెడ్డి, నాగిరెడ్డి, కృష్ణారెడ్డి రైతులు మహిళలు పాల్గొన్నారు.

## కిలారును పరామర్శించిన మంత్రి తుమ్మల

**సత్తుపల్లి నవంబర్19(ప్రజా జ్యోతి ):** పట్టణంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కిలారు వెంకటేశ్వరరావు కాలికి గాయం అవటంతో, విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారి స్వగ్రాహానికి ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. జాగ్రత్తగా ఉండాలని,పలు సూచనలు అందజేశారు. ఆయన వెంట మిస్ట్ విద్యాసంస్థల అధినేత చలసాని సాంబశివరావు, ఉడత లేని అప్పారావు, వినుకొండ కృష్ణ, పువ్వాళ్ళ ఉమా, కొప్పుల రమేష్, కిలారు కేశవరావు, తుమ్మల అభిమానులు ఉన్నారు.

